TIMES OF VARTHA (06-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/6/2025 5:59 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ మంగళవారం, 06 - మే - 2025 సంపుటి : 16 సంచిక : 274 పేజీలు 08 వెల : 6/-




## అభివృద్ధికి సహకరిస్తాం..

- రహదారులకు భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి
- నేషనల్ హైవే-363ను ప్రారంభించిన కేంద్ర మంత్రి గడ్కరీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. రహదారుల అభివృద్ధి కోసం పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. సోమవారం రాష్ట్రంలో పర్యటించిన నితిన్‌గడ్కరీ పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి పలు జాతీయ రహదారులు, ఫ్లైఓవర్లను ప్రారంభించారు. తొలు త కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న నితిన్‌గడ్క రీ.. మంచిర్యాల-ఆసిఫాబాద్ జిల్లాల మీదు గా మహారాష్ట్ర సరిహద్దు వరకు రూ.3,900 కోట్లతో నిర్మించిన నేషనల్ హైవే-363 నాలుగు వరుసల రహదారితోపాటు నిర్మల్-ఖానాపూర్ ఎన్‌హెచ్-61 రెండు వరుసల రహదారి, ఆదిలాబాద్ మీదుగా వెళ్తున్న నాగ్‌పూర్-హైదరాబాద్ నేషనల్ హైవే-44లో అండర్‌పాస్‌లు, జంక్షన్లను ప్రారంభించారు. అనంతరం బీహెచ్‌ఈఎల్ చౌరస్తా, ఆర్సీపురం డివిజన్‌లో నిర్మించిన ఫ్లైఓవర్లతోపాటు అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఆయా కార్యక్రమ్లాలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎంపీలు పాల్గొన్నారు.

### ఉన్న ఆదాయానికి మించి ఉద్యోగులకు

# పైసా ఇవ్వలేను

## మీ సమరం 98 శాతం ఉన్న ప్రజల మీదా?

- మీ జీతాలు, పెన్షన్లు ఇచ్చే వారి పట్ల బాధ్యత లేదా?
- కొత్త కోరికలతో దీక్షలకు దిగితే వ్యవస్థ కూలుతుంది
- కరెంటు, పెన్షన్లు.. ఏ పథకాలు ఆపాలో చెప్పండి
- రాజకీయ పార్టీల చేతుల్లో పావులుగా మారొద్దు
- ఆర్థిక వ్యవస్థను నాశనం చేసినోడు ఫాంహౌసలో..
- అప్పు కోసం వెళ్తే బ్యాంకులు దొంగల్లా చూస్తున్నాయి
- ఉద్యోగులను ఉద్దేశించి సీఎం రేవంత్ వ్యాఖ్యలు




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉద్యోగ సంఘాలు సమరం చేస్తామని ప్రకటించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరిపై, ఎందుకు సమరం చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టే బాధ్యత ఉద్యోగులకు లేదా? అని ప్రశ్నించారు. ఆర్థిక పరిస్థితి కుదురుకుంటున్న తరుణంలో కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుందని హెచ్చరించారు. తనను నిలువునా కోసినా వస్తున్న ఆదాయానికి మించి తానేమీ చేయలేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం అంటే తాము మాత్రమే కాదని, ఉద్యోగులు కూడా అందులో భాగమేనని చెప్పారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబర్చిన పోలీస్ సిబ్బందికి అవార్డులు అందించే కార్యక్రమం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం కలిస్తే కేవలం 2 శాతం మాత్రమే ఉన్నారని చెప్పారు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి బాధ్యత ఈ రెండు శాతం మంది మీద ఉందన్నారు. ఉద్యోగ సంఘాలు ప్రకటించిన సమరం 98శా ఉన్న రాష్ట్ర ప్రజలపైనా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పదేళ్లల్లో ప్రభుత్వ ఉద్యోగి ఏనాడే 1న వేతనం తీసుకోలేదని రేవంత్ ప్రస్తావించారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రూ.1.58 లక్షల కోట్లు అప్పు తెచ్చిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు రూ. 1.52 లక్షల కోట్లు కట్టామని వివరించారు. తెచ్చిన అప్పులోంచి ఒక్క రూపాయి కూడా ప్రజా సంక్షేమానికి గానీ, ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలకు గానీ వాడలేదని చెప్పారు. గత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు సంబంధించి నెలకు రూ. 7 వేల కోట్లు అసలు, మిత్తి చెల్లిస్తున్నామని వివరించారు. ఉద్యోగుల పదవీ కాలం 58 ఏళ్లనుంచి మూడేళ్లు పెంచిపోయారని, రిటైర్మెంట్ బకాయిలు రూ.8,500 కోట్లు పెడింగ్ పెట్టి వెళ్లారని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పదహారు నెలల్లో రూ.30 వేల కోట్లు రైతుల ఖాతాలకు బదిలీ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం ఉచిత విద్యుత్ బకాయిలు వేల కోట్లు బాకీ పెట్టిందని చెప్పారు.

మిగతా 6లో..

### కులగణన, ఎస్సీ వర్గీకరణ..

### టీకాంగ్రెస్ విజయాలు : మహేశ్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


కులగణన, ఎస్సీ వర్గీకరణ రెండూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సాధించిన గొప్ప విజయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఒత్తిడి వల్లే జన గణనతో పాటు కులగణన చేపడతామంటూ కేంద్రం ప్రకటించిందని చెప్పారు. గాంధీభవన్‌లో మహేశ్‌గౌడ్‌ను కలిసిన గౌడ సంఘం నేతలు.. ఖమ్మంలో గౌడసంఘం భవన నిర్మాణానికి నిధులివ్వాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించి.. నిధులు ఇప్పిస్తానంటూ మహేశ్‌గౌడ్ హామీనిచ్చారు. తాను గౌడ్‌గా పుట్టినందుకు గర్విస్తున్నానని.. రాజకీయంగా గౌడ్‌లు ఎదగాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ) తలపెట్టిన మన్మోహన్‌సింగ్ ఫెలోషిప్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని మహేశ్‌గౌడ్ ఆవిష్కరించారు.

## ఢిల్లీ-హైదరాబాద్ మ్యాచ్ రద్దు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఐపిఎల్‌లో భాగంగా సోమవారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ వర్షం వల్ల అర్ధాంతరంగా రద్దయ్యింది. భారీ వర్షం హైదరాబాద్ ఇన్నింగ్స్ సాధ్యం కాలేదు. వర్షం వల్ల స్టేడియం చిత్తడిగా మారడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. మ్యాచ్ రద్దు కావడంతో హైదరాబాద్ లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 133 పరుగులు చేసింది. ఆరంభం నుంచే హైదరాబాద్ బౌలర్లు చెలరేగి బౌలింగ్ చేశారు. ముఖ్యంగా కెప్టెన్ కమిన్స్ అసాధారణ బౌలింగ్‌తో చెలరేగి పోయాడు. ఢిల్లీ ఓపెనర్లు కరుణ్ నాయర్ (0), ఫాఫ్ డుప్లెసిస్ (3)లను అతను ఔట్ చేశాడు. అభిషేక్ పొరెల్ (8) కూడా కమిన్స్ వెనక్కి పంపాడు. కెఎల్ రాహుల్ (10), కెప్టెన్ అక్షర్ పటేల్ (6) కూడా విఫలమయ్యారు. దీంతో ఢిల్లీ 29 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో ట్రిస్టన్ స్టబ్స్ 41 (నాటౌట్), అశుతోష్ శర్మ (41) జట్టును ఆదుకున్నారు.








## రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో

# స్వల్ప భూకంపం

- కొన్ని సెకన్ల పాటు భూప్రకంపనలు.. రిక్టర్ స్కేలుపై 3.8 గా నమోదు
- భయాందోళనలతో పరుగులు తీసిన ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భూమి కంపించింది. పలు ప్రాంతాలలో కొన్ని సెనక్ల పాటు భూప్రకంపనలు సంభవించాయి. కొమురంభీం ఆసిబాద్ జిల్లా గోలేటి సమీపంలో పులికుంట కేంద్రంగా సోమవారం సాయంత్రం 6 గంటల 50 నిమిషాలకు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 3.8 గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి అధికారులు పేర్కొన్నారు. మంచిర్యాల, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, కరీంనగర్ జిల్లా వేములవాడ, గంగాధర, చొప్పదండి, రామడుగు, నిజాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి, మోర్తాడ్, సిరికొండ మండలాల్లో భూమి 2 సెకన్ల పాటు కంపించింది. మరోవైపు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, లక్ష్మణచందా, జన్నారం మండలాల్లో 2 నుంచి 5 సెకన్ల పాటు భూ ప్రకంపనలు సంభవించాయి. అనూహ్య పరిణామాలతో హడలెత్తిన ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలో భూ ప్రకంపనలతో పల్లె అర్జున్ అనే రైతు ఇల్లు కూలిపోగా, ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఆయన కుటుంబ సభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు.

## రాష్ట్రంలో మావోయిస్టులపై నిషేధం ఎత్తివేయాలి

- అనేక మందిని నక్సల్స్ అన్యాయంగా చంపేశారు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మావోయిస్టుల మెప్పు పొందేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ పోటీ పడుతు న్నారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే రాష్ట్రంలో మావోయిస్టులపై నిషేధం ఎత్తివేయాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ పార్టీనే మావోయిస్టులను నిషేధించిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్.. మావో యిస్టులపై నిషేధం ఎత్తివేసి చర్చలు ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. మావోయిస్టు పార్టీతో చర్చలు లేవని, వారు బేషరతుగా తుపాకులు వీడి లొంగిపోవాలన్నారు. రాష్ట్రంలో పీపుల్స్ వార్ పార్టీ, మావోయిస్టులు అనేక విధ్వంసాలకు పాల్పడ్డారని, ఎంతో మంది ప్రజాప్రతినిధులు, నాయకులను పొట్టన పెట్టుకున్నారని పేర్కొన్నారు. ధర్మం కోసం పాటుపడిన ఎంతో మంది జాతీయ వాదులను దుర్మార్గంగా కడతేర్చారని చెప్పారు.

## పది శాతం కమిషన్ ఇస్తేనే బిల్లులు

- అసమర్థ పాలనతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మల్కాజ్గిరి ఎంపి ఈటల ధ్వజం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో పది శాతం కమిషన్ ఇస్తే తప్ప బిల్లు చెల్లించలేని దయనీయ పరిస్థితి నెలకొందని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.10 నుంచి రూ.20 లక్షల మధ్య పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ వాటిని చెల్లించలేదని అన్నారు. ఈ హామీకి పూర్తిగా మాట తప్పారని విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కాంట్రాక్టర్లు మంత్రులను పట్టుకుని పది శాతం కమిషన్ ఇస్తున్నారని, అయినా వారు తమ బిల్లులు పొందలేక గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ, ఆర్టీసీ ఉద్యోగులు దాచుకున్న తమ డబ్బులు తీసుకోలేని స్థితిలో ఉన్నారని, రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు రిటైర్మెంట్ ప్రయోజనాల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు అందవలసిన పెన్షన్లు అందడం లేదని అన్నారు. రాష్ట్రంలో అసమర్థ పాలన సాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కుదించేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు.

TIMES OF VARTHA (06-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/6/2025 5:59 AM Page 2



## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ లో జిల్లాకు నాలుగు మెడల్స్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో నిజామాబాద్ జిల్లాకు చెందిన నలుగురు రెజ్లర్లు మెడల్స్ సాధించారు. తెలంగాణ రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని హిమాయత్ సాగర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లాకు చెందిన బి. సోనియా 40 కేజీల కేటగిరిలో గోల్డ్ మెడల్, బి. రోజా 43 కేజీల కేటగిరిలో సిల్వర్ మెడల్, డి. స్రవంతి 53 కేజీల కేటగిరిలో సిల్వర్ మెడల్, బి. ప్రవీణ్ 40 కేజీల కేటగిరిలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న నిజామాబాద్ జిల్లా బృందానికి సీనియర్ క్రీడాకారుడు, అసోసియేషన్ సభ్యుడు ఐ. దేవేందర్ కోచ్ కం మేనేజర్ గా వ్యవహరించారు.

## విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

విద్యార్థులు కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించారని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన ఇందూర్ మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులను సన్మానించారు. పాఠశాల విద్యార్థిని టి. సంజన 588మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ఫలితాలను సాధించడం పట్ల విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసాన్ని కూడా ఇదే స్ఫూర్తి తో పూర్తి చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు మిగిలిన వారికి ప్రేరణ కలుగ జేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ..తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులను సాధించడం బోధన్ డివిజన్ కె గర్వకారణమని అన్నారు.

## ప్రజావాణికి 117 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 117 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమ స్యలను అదనపు కలెక్టర్లతో పాటు జడ్పీ సీఈవో సాయాగౌడ్,నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జస్టిస్ గిరిజా ప్రియదర్శినికి 'బార్' నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని మృతికి నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఘనంగా నివాళులర్పించింది. జస్టిస్ ప్రియదర్శిని ఆదివారం అనారోగ్యంతో హైదరాబాద్ లో మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హల్ లో బార్ ఉపాధ్యక్షుడు దిలీప్ అధ్యక్షత జరిగిన సంతాప సమావేశంలో జస్టిస్ ప్రియదర్శిని జీవనాన్ని వివరించారు. మహిళల సాధికారతలో ఉన్నత స్థానానికి చేరుకున్న ఆమె ఎంతో జీవితం ఉన్న మృత్యువు పాలుకావడం దురదృష్టకరమని ఆయన అన్నారు. అనంతరం బార్ ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు కామారెడ్డి బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మోహన్ రావు కులకర్ణి అకాల మృతి విషాదకరమని అన్నారు. కామారెడ్డి, నిజామాబాద్ కోర్టులలో న్యాయవాద వృత్తిలో ఉంటు అందరి మన్ననలు పొందారని తెలిపారు. సమావేశంలో బార్ కోశాధికారి నారాయణ దాసు, న్యాయవాదులు సంగమేశ్వర్ రావు, కిరణ్ కుమార్ గౌడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, న్యాయమూర్తి, న్యాయవాది ల వృత్తి జీవన గమనాన్ని యువ న్యాయవాదులు స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలని అన్నారు. అనంతరం న్యాయవాదులు ఇద్దరి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం చాకిర్యాల్,కొడిచెర్ల గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి,రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెండోరా మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు,భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్,పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం,సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ,పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన,విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మెండోరా మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలోని 8 రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహశీల్దార్ సంతోష్ రెడ్డి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఉపాధి హామీ కూలీల సమస్యలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. వేల్పూర్ మండలం లోని రామన్నపేట్ గ్రామంలో వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయో, లేవో అని నేరుగా ఈరోజు వారి వద్దకే వెళ్లి తెలుసుకున్నారు. ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకే చేరే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. అందులో ముఖ్యంగా మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, 500సబ్సిడీ సిలిండర్, రైతులకు సన్న ధాన్యానికి 500/-బోనస్,అర్హులైన రైతులకు రెండు లక్షల రుణ మాఫి, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల లోపు వాడిన వారికి ఉచిత విద్యుత్, పేదలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం... ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్, వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, వేల్పూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు రమణ, జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ భూమా రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆత్మరామ్, అక్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి, రామన్నపేట్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నాల చిన్నయ్య, మోహన్, నితీష్, శోభన్, సృజన్, శ్రీను, మహేష్, గణేష్, కిషన్, హరీష్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ పౌరులను భారత దేశం నుంచి వెళ్లగొట్టండి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ఆధ్వర్యంలో సి పి కి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మన భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ పౌరులను వెంటనే ఇక్కడి నుంచి వెళ్లగొట్టే చర్యలు చేపట్టాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు వినతిపత్రం అందజేశారు. జమ్మూ, కాశ్మీర్ పహల్గాం లో హిందువుల పైన జరిగిన ఉగ్రవాదా చర్య తరువాత దేశ అంతర్గత శాంతి భద్రతలో భాగంగా పాకిస్థాన్ పౌరులు భారతదేశాన్ని విడిచి పోవాలి అనే కేంద్ర ప్రభుత్వ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా అమలు చేసి నిజామాబాదు జిల్లాలో పాకిస్థాన్ పౌరసత్వం ఉన్న వ్యక్తులను వెళ్లగొట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కలిసి జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్యను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి మాట్లాడుతు నిజామాబాదు జిల్లాలో పాకిస్తాన్ పౌరసత్వం, చెల్లుబాటు కానీ వీసాలతో నివసించే వారిని గుర్తించి వారిని బహిష్కరించాలన్నారు. గతంలో నిజామాబాదులో పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వ్యక్తులు పట్టుపడ్డ సందర్భాన్ని గుర్తు చేస్తూ అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేసి వారిని గుర్తించాలని సూచించారు. నగర అంతర్గత శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షం పాలిత రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేయడం లేదు అన్నారు. దీని మూలాన ఉగ్రవాదాన్ని పెంచి పోషించినట్లే అవుతుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ఈ దేశ పౌరులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మండల అధ్యక్షులు,కార్పొరేటర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో జరిగే మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

### పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్త్రీల ఆత్మగౌరవన్ని బంగపరిచే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బి ఓ డబ్ల్యు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెకరెట్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చి తెలంగాణ రాష్ట్రానికి అనవసరమైన అందాల పోటీలకు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. ఉంటే ఆత్మవిశ్వాసం గుర్తింపు వస్తాయని, అదే వ్యక్తిత్వమని అందాల పోటీల్లో ప్రచారం చేయడం స్త్రీ జాతికి అవమాన కరమన్నారు. కార్పొరేటు వ్యాపారం కొరకు స్త్రీని అంగట్లో సరుకుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం నీచమైన పని అన్నారు. మహిళలను మరింత లైంగిక హింసకు గురి చేయడానికే తప్ప ఇంకోటి కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో, దేశంలో మహిళలు ఎన్నడూ కూడా అందాల పోటీలు కోరలేదని, వారి అభివృద్ధి కోసం, ఉపాధి కల్పన కోసం మాత్రమే ఓట్లు వేయడం జరిగిందన్నారు. కానీ అధికారం వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వం ఉపాధి కల్పించకుండా, ప్రభుత్వ విద్య ఆసుపత్రులను కల్పించకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదిస్తు న్నారన్నారు. బికినీ డ్రెస్సులు వేసుకొని తెలంగాణలో అందాల పోటీలు జరుగుతుంటే, ఏ రాజకీయ పార్టీ కూడా వ్యతిరే కించకుండా పెట్టుబడి దారులతో కలిసి ప్రజలను దోపిడీకి గురిచేస్తు న్నారని అన్నారు. ప్రగతిశీల ఆలోచనలతో తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు కోసం కలిసికట్టుగా తెలంగాణ ప్రజానీకం ముందుండాలని కోరారు. ఈ కార్య క్రమంలో నగర అధ్యక్షకార్య దర్శులు నీలం లక్ష్మి, జి. సంజన, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కారల్ మార్క్స్ తదితరులు పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం
06-05-2025


## కాకతీయ విద్యార్థి స్టేట్ ర్యాంక్ సాధించడం గర్వకారణం

- విద్యార్థులను తీర్చిదిద్దుతున్న యాజమాన్యం అభినందనీయం
- మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



యావత్ తెలంగాణ రాష్ట్రంలోనే కేంద్రంలోని కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయిలో అత్యున్నత మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ శాసన సభ్యుడు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో 10వ తరగతి చదివిన విద్యార్థి ఎస్.క్రితి 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించిన సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.రజనీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.గత 35 సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లా సుదీర్ఘ విద్యారంగంలో కాకతీయ విద్యాసంస్థలు చేస్తున్న కృషి వర్ణించ లేనిదన్నారు. ప్రతి సంవత్సరం జిల్లాకు చెందిన మారుమూల ప్రాంతాల విద్యార్థులు కాకతీయ విద్యాసంస్థల్లో చదువుతూ జిల్లా, రాష్ట్ర ర్యాంకులు సాధించడం గమనార్హం అన్నారు. అంతేకాకుండా దశాబ్దాలుగా ఈ విద్యాసంస్థలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఆయా రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు యాజమాన్యం చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో భాగంగా 2024 - 25 విద్యా సంవత్సర ఎస్ఎస్సి ఫలితాల్లో 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించిన క్రితి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా ఆమెతోపాటు 591 మార్కులు సాధించిన నిత్యేష్ 6వ ర్యాంక్, ఎస్. ఎన్. వి. అఖిల్ 590 మార్కులు సాధించి 7వ ర్యాంక్, డి. కృతి 586 మార్కులతో 10వ ర్యాంక్, సాయి శ్రేయస్,వర్షిని 586 మార్కులతో 11వ ర్యాంక్,కౌశిక్ ప్రసాద్, గౌతమ్,అదిబా సిద్ధిఖీ 585 మార్కులతో 12వ ర్యాంక్, జస్వంత్ 584 మార్కులతో 13వ ర్యాంక్, ఆస్తా గౌర్ 583 మార్కులతో 14వ ర్యాంక్, భవాని, యోచన 582 మార్కులతో 15వ ర్యాంక్, అక్షర 581 మార్కులతో 16వ ర్యాంక్, సహస్ర 580 మార్కులతో 17వ ర్యాంకులు సాధించినట్లు చైర్మన్ సి. హెచ్. రజనీకాంత్ వివరిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులను తీర్చి దిద్దడంలో తమ విద్యాసంస్థలో చేర్పించిన తల్లిదండ్రులకు, నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నతమైన ర్యాంకుల దిశగా నడిపిస్తూ ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ సి. హెచ్. రామోజీ రావు, ప్రిన్సిపల్ మొహమ్మద్ ఫరీదుద్దీన్, కే ఓ ఎస్ ప్రిన్సిపల్ వస్త్రాల చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ సురేష్, ఫణీంద్ర, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కార్యాలయం ముందు ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి శీతల చలి వేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు సందీప్ సారడ తెలిపారు. గత కొన్ని రోజుల నుంచి భానుడి ప్రతాపం చాలా ఎక్కువగా ఉందని, వేడికి ప్రయాణకుల దాహార్తి తీర్చడానికై ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జుగల్ జాజు, శ్యాం జీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వీరితో పాటు గౌరవ అతిధులుగా ఆర్పీఎఫ్ ఐపీఎఫ్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్వాడి యువ మంచ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ అంకిత అగర్వాల్, కార్యదర్శి కృష్ణ కుమార్ మాలు, సహాయ కార్యదర్శి రమేష్ పాండే, కోశాధికారి సందీప్ కుమార్ రాటి, కార్య నిర్వహణ అధికారి కృష్ణా ఉపాధ్యయ, ఆర్పీఎఫ్ ఎస్సై ప్రవీణ్, పి. హరిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ కార్మిక సంఘాల జేపీసీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మున్సిపల్ కార్మిక సంఘాల టియుసిఐ, ఏఐటీయూసీ, సీఐటీయూ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును మున్సిపల్ అడిషనల్ కమిషనర్ జయ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాలు అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొంటారన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు రూ.26,000లు ఇవ్వాలని, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కే. భూపతి, కే. రాజేశ్వర్, డి. కిరణ్, ఎన్. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## మధుమాలంచ విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం లోని మదుమలాంచ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థినిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సన్మానించారు. పట్టణానికి చెందిన పది పరీక్షలలో 509 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన కావ్య ప్రథమ శ్రేణి మార్కులు సాధించడం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు.పట్టణంలోని వ్యాపారి అయిన సింది విజయ్ కుమార్తె కావ్య పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం గర్వ కారణంగా ఉందని ప్రధానోపాధ్యాయులు నరేందర్ అన్నారు.

## కల్దుర్కి వద్ద ఇసుక టిప్పర్ లు నిలిపి వేత..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఇసుక రవాణా పై బోధన్ మండలం కల్దుర్కి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇసుక టిపర్లను నిలిపి వేశారు. ప్రతిరోజు వందలాదిగా వెళుతున్న టిప్పర్లు,ట్రాక్టర్ల వలన రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాస్తారోకో నిర్వహించారు. మంజీరాలో ఇసుక తోడేయడం వల్ల వ్యవసాయ భూములలో బోర్లు ఎత్తిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిప్పర్లు, ట్రాక్టర్లు అధిక లోడుతో వెళ్లడం వలన పంట పొలాల కోసం వేసుకున్న మొరం రహదారి పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కల్దుర్కి, సిద్దా పూర్, ఖండుగాం లలో మంజీరా నది వద్ద టిప్పర్ లు, ట్రాక్టర్ ల వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక రవాణా నిలిపి వేయాలని రైతులు డిమాండ్ చేశారు.లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## స్త్రీల ఆత్మగౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను ప్రతిఘటిద్దాం

### ఐద్వా జిల్లా కార్యదర్శి బెజ్గం సుజాత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్త్రీల ఆత్మగౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను ప్రతిఘటిద్దామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్గం సుజాత పిలుపునిచ్చారు. సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్లో ఐక్య వేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం పి ఓ డబ్ల్యు కార్యదర్శి సంధ్య, ఐద్వ జిల్లా కార్యదర్శి సుజాత, అరుణ, జిల్లా నాయకుడు రాజు మాట్లాడుతూ స్త్రీల ఆత్మగౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను ప్రతిఘటిద్దామని,హైదరాబాదులోజి జరగబోయే మిస్ వరల్డ్ 72వ అందాల పోటీలను రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసనలు కరపత్రాల పంపిణీ చేసి వినతి పత్రాల పంపిణీ లాంటి నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవట్లేదన్నారు. విద్యా, వైద్య, ఉద్యోగం పై ప్రత్యేక దృష్టి పెట్టి కార్మికులకు వేతనాలు సరిగ్గా ఇవ్వలేని ప్రభుత్వం ప్రజల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచే విధంగా ప్రభుత్వాలు పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేని అందాల పోటీలను నిర్వహించి బడా పెట్టుబడిదారులకు బిజినెస్ మాన్ లకు ఉపయోగపడే పోటీలను పెట్టి కెసిఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి అడుగులు అని నిరూపిస్తు మహిళల్లో వాళ్లపై వాళ్లకు ఉన్న ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయే విధంగా పోటీలకు అనుమతించి రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్న విశ్వాసాన్ని పోగొట్టుకుంది కాబట్టి ఇచ్చిన హామీలను అమలుపరిచి ప్రజల్లో విశ్వాసాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోటీలు జరుగుతాయి కాని ప్రభుత్వం పైన ప్రజలు విశ్వాసం కోల్పోతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా అధ్యక్షురాలు అనిత, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్, పి ఓ డబ్ల్యు నాయకులు లక్ష్మీ, సంజన, అమూల్య, మంజుల, కీర్తి పాల్గొన్నారు.

## ఇరిగేషన్ లిఫ్ట్ పనులు పూర్తి చేసి సకాలంలో నీరు అందించాలని వినతి..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



ఇరిగేషన్ లిఫ్ట్ పనులు సకాలంలోపూర్తి చేసి,వర్షాకాల పంటలకు నీరు అందించాలని మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు ఇరిగేషన్ ఆర్మూర్ఈఈ ఈ రామారావు ఏడిడి ఎస్ ఇ నిజామాబాద్గా చార్జ్ తీసుకున్న సందర్భంగా వారిని కోరారు.ముల్లంగి గొట్టుముకుల బొంకన్ పల్లి గ్రామస్తులతో కలిసి,లక్నపూర్ లిఫ్ట్ ఇరగేషన్ పనులు 75% పూర్తి అయ్యాయని, మిగితా 25% పనులు పూర్తి చేసి ఈ వర్షాకాల పంటలకు సకాలంలో నిరందించాలని కోరారు. ఈ సందర్భంగా ఇఇ, డివై ఇ ఇ స్పందించి,జులై 15 లోగ మిగిలిన లిఫ్ట్ పనులు పూర్తి చెసి నీరందిస్తామని తెలియజేయటంతో ఇఇ, డివైఇ ఇ రైతులతరపున జిల్లాపరిషత్ మాజీ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు సన్మానించారు. కార్యక్రమంలో ముల్లంగి శామ్ రావు, ఆశన్న, నవీన్, జనార్ధన్, శ్రీనివాస్, ప్రమోద్, ఒడ్డెన్న, గంగారెడ్డి, సుదర్శన్ రావు., ప్రవీణ్, అఖిల్ గౌడ్, పల్లెన్న, దేవన్న, నాగరాజ్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష కార్యదర్శులుగా కిరణ్, స్వామి

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి బి. గోపిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముందుగా అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర జిమ్నాస్టిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ హాజరు కాగా ఎన్నికల అధికారిగా గోపి రెడ్డి, రాష్ట్ర అబ్జర్వర్ ముస్తఫా, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ గా భూమారెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ నుంచి పరిశీలకులుగా ఆర్చరీ కోచ్ మద్దుల మురళి వ్యవహరించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఏ. కిరణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి. స్వామి కుమార్, కోశాధికారిగా చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్, హర్దీప్, విజయ్, వేణు రాజ్, సంయుక్త కార్యదర్శిగా బుచ్చన్న, సురేష్ రెడ్డి, ప్రవీణ్, దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా రాజేశ్వర్, మురళి, ప్రకాష్, సంధ్య, రాకేష్, రాజకుమార్, మణి తేజ, శ్రీకాంత్ లను నియమించినట్లు నూతనంగా ఎన్నికైన కార్యదర్శి స్వామి తెలిపారు.




## సాఫ్ట్ బాల్ స్టేట్ ఛాంపియన్లకు ప్రశంసలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో బంగారు పథకాలు సాధించి ఛాంపియన్షిప్ అందుకున్న తొర్లికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడాకారులను జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ ప్రశంసించారు. ఈనెల 2 నుంచి 4 వరకు వివేకానంద స్టేడియం జగిత్యాల జిల్లాలో జరిగిన 11వ జూనియర్ బాలికల రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా జట్టు తరఫున జడ్పీహెచ్ఎస్ తొర్లికొండ విద్యార్థులు జి. వనజ, జి. వరలక్ష్మి, ఎల్. అంజలి పాల్గొని జిల్లా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జక్రాన్ పల్లి మండల విద్యాధికారి, తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ మూడెడ్ల శ్రీనివాస్, బ్రాహ్మణపల్లి సొసైటీ చైర్మన్ కాటిపల్లి నర్సారెడ్డి, మండల కాంగ్రెస్ యూత్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఉత్కం శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. తొర్లికొండ పాఠశాల విద్యార్థులు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఎస్ ఎస్ సి పరీక్షలలో 100% ఉత్తీర్ణతతో మంచి మార్కులు సాధించడంతోపాటు క్రీడా విభాగంలో రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీలలో బంగారు పతకాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ పల్లె గంగాధర్, ఓఎస్ శేఖర్ పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం నమోదు చేసుకోవాలి : ఏఓ సిద్దిరామేశ్వర్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వ్యవసాయ భూములున్న రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం జారీచేయనున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్డు కోసం మండలంలోని రైతులు నమోదు చేయించు కోవాలని ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్దిరామేశ్వర్ కోరారు.సోమవారం నుండి నమోదు కార్యక్రమం ప్రారంభం అయిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్నిధి, పీఎం కిసాన్ ఫసల్ భీమా యోజనా, కేంద్ర ప్రభుత్వ పథకాల కోసం ఈ గుర్తింపు కార్డు తప్పనిసరి అని తెలిపారు. రైతులు తమ పట్టాదారు పాసుబుక్ నెంబర్, ఆధార్ కార్డును ఫోన్ నెంబర్కు లింక్ చేసుకోవాలన్నారు. అయితే ఫోన్ నెంబర్ తమ ఆధార్కి లింక్ అయి ఉండాలన్నారు. రైతులు స్థానిక ఏఈవోల వద్ద గాని లేదా మీ సేవా కేంద్రాలలోగాని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.ఒక వేళ రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే పీఎం కిసాన్నిధి డబ్బులు పడవు అని తెలిపారు. జూన్ 6వ తేది వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేశారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం
06-05-2025


# సమస్యలపై పోరాటాలతో ముందుకు సాగుతున్న సిఐటియు ఆదరిస్తున్న కార్మిక వర్గం

## చేరికలతో మరింత బలపడుతున్న సిఐటియు

### ఎస్సిఈయు ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




సింగరేణి కార్మికులను, కార్మిక సంఘాలను కలుపుకొని, పోరాటాలు చేస్తూ, ఐక్య పోరాటాలకు వారధిగా ఉంటూ, సింగరేణి కార్మికుల సొంతింటి కల, పెర్క్ పై ఐటి మాఫీ, మారు పేర్లు, ఇతర సమస్యల పైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా కార్మికుల చైతన్యవంతులను చేయడంతో పాటు ఆందోళనలు, పోరాటాలతో ఏరియాలో కార్మికుల్లో యూనియన్ కు విశేష ఆదరణ లభించడంతో, కార్మికుల చేరికలతో యూనియన్ కు మరింత బలం చేకూరుతూ, యూనియన్ మరింత బలపడుతుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు తెలిపారు. ఏరియాలోని కాసీపేట 2 గని పై సోమవారం నిర్వహించిన ద్వార సమావేశంలో మైనింగ్ స్టాప్, టెక్నికల్ స్టాఫ్ సిబ్బందితో పాటు పలువురు కార్మికులు యూనియన్ లో చేరగా, వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం మంద నరసింహారావు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకురానున్న లేబర్ కోడ్ ల వలన కార్మికులకు హక్కులనేవి లేకుండా పోయే ప్రమాదం ఉన్నదని, మే 20న జరుగు దేశవ్యాప్త సమ్మెలో దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులతో పాటు సింగరేణి కార్మికులు సైతం పాల్గొని, సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దూకుడుగా వ్యవహరిస్తుందని, కార్మికులు కొత్త హక్కులు కల్పించకపోగా, చట్టబద్ధంగా ఉన్నటువంటి హక్కులను కాలరాసేలా కొత్త కోడ్ లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఇవి అమలైతే భవిష్యత్తులో పరిశ్రమలను నష్టాల్లో చూపెట్టి, కార్మికులకు పట్టు పైసలకు సైతం ఎసరుపెట్టే అవకాశం ఉందని తెలిపారు. సమ్మె చేస్తే కార్మికులకు, చేయించిన కార్మిక సంఘాలకు పెనాటి వేసే విధానాన్ని జరిమానాలు వేసే విధానాన్ని తీసుకు వస్తున్న తీరును కార్మికులు గమనించాలని కోరారు. కార్మిక సంఘాల మధ్య ఎన్ని వైరుధ్యాలు ఉన్నా, కార్మిక హక్కులు కాపాడడానికి, అందరూ ఏకతాటిపైకి వచ్చి మే 20న దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, కార్మికులు గమనించాలని సూచించారు. రైతు పోరాట స్పూర్తితో లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు కార్మిక సంఘాల పిలుపును అందుకొని, ఆందోళన కార్యక్రమాలలో కార్మికులు పాల్గొనాలని కోరారు. సింగరేణికి వచ్చిన లాభాల నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటాలు తీసుకుంటున్నాయే తప్ప, నూతన గనులను కేటాయించి,సింగరేణి భవిష్యత్తును పెంచుదామని చూడటం లేదని,బకాయిల సైతం పేరుకు పోతున్న పట్టించుకోవడం లేదని విమర్శించారు. యూనియన్ లో చేరిన వారిలో మైనింగ్ స్టాప్ ఓవర్ మెన్ మహేష్, రాజేష్, అరవింద్, టెక్నికల్ స్టాఫ్ ఫోర్ మెన్ నవీన్, ఎలక్ట్రిషన్ మధుకర్, కార్మికులు సతీష్, సూరం మనోజ్, నాగుల మురళి, చిలుక రాజేష్ లు కలరు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, గని పిట్ కార్యదర్శి బుద్దె సురేష్, ఆర్గనైజర్ విద్యాసాగర్,షిఫ్ట్ ఇంచార్జ్ నామాని సురేష్, నాయకులు శ్రావణ్,అలవాల సంజీవ్,గని కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నృత్యం

## యోగ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజిక్‌లపై శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ద్వారా నృత్యం, యోగ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మ్యూజిక్, లపై వేసవి శిక్ష శిబిరం, మాక్లూర్ కేంద్రములో గల,ఉర్దూ మీడియం జిల్లాపరిషత ఉన్నత పాఠశాలలో, 10వ తేది నుండి 25వ తేది వరకు 15 రోజులపాటు నిర్వహించబడుతాయని మండల విద్యాదికారి తెలియ జేశారు. 6వ తరగతి నుండి 10వ తరగతి, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొనవచ్చని ఎం ఇ ఓ సత్యనారాయణ తెలియజేశారు.

# కులగణనపై కేంద్రం నిర్ణయం హర్షనీయం

## ఇది బీసీల పోరాటాల విజయం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశవ్యాప్తంగా చేపట్టే జనగణనలో కుల గణన చేస్తామని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంతో పాటు అనేక రాష్ట్రాలలో సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యమాలతో ప్రజలను చైతన్యవంతులు చేస్తూ, బీసీల హక్కుల కోసం నిరంతరంగా పోరాటం చేస్తున్నవంటి బీసీ సంఘాలు చేసిన పోరాటం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం కులగణనపై నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఇది బీసీల పోరాటాల ఫలితమని తెలిపారు. రాష్ట్రంలో సైతం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో మేమెంతో మాకంతా వాటా కావాలని అనేక పోరాటాలను నిర్వహించి, బీసీల ఉద్యమంతో అధికార పక్షాన్ని బీసీల వైపు మళ్లించే విధంగా అనేక పోరాటాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సైతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించి, రాష్ట్రంలో కులగణన నిర్వహించి, అసెంబ్లీలో చట్టం చేసి, కేంద్రానికి పంపినందుకు గాను కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని దేశ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం తీసుకున్న నిర్ణయాన్ని సైతం హర్షిస్తూ, ఆయన నిర్ణయాన్ని స్వాగతిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలోపు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం యువజన పట్టణ అధ్యక్షులు మూడారపు శేఖర్ పాల్గొన్నారు.

# ఎమ్మెస్సిఫారంలో టీబి రహిత గ్రామాలపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



క్షయవ్యాధిని నిర్మూలించడానికి గ్రామ పంచాయతీ స్థాయిలో తీసుకునే ఒక కార్యక్రమం టీబీ ముక్త్ గ్రామ పంచాయతీ అని బోధన్ డీఎల్పీఓ నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో గురించి అవగాహన పెంచడం, స్క్రీనింగ్ ద్వారా రోగాలను గుర్తించడం, చికిత్సను ప్రోత్సహించడం,దానిని నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. సోమవారం ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సిఫారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో టీబీముక్త్ గ్రామ పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ నాగరాజు మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు క్షయ గురించి,దాని లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, చికిత్స, నివారణ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో క్షయను పూర్తిగా నిర్మూలించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. టీబి రహిత గ్రామాలు ఆరోగ్యకరమైన గ్రామాలుగా మారుతా యన్నారు. ఈ మేరకు గ్రామంలో క్షయ వ్యాధి లక్షణాలున్న 35 మందివి కళ్లెం శాంపిల్లను సేకరించారు. ఈ కార్యక్రమంలో జిపి సెక్రటరీ రాజు, వైద్య సిబ్బంది రాజశేఖర్, దేవేందర్,ఆశా కార్యకర్తలు, కిషోర్, మోహన్, కారోబార్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ సేవలు విస్తృతపరచాలి

## ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ ఉదయ సూర్యభగవాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లయన్స్ సేవలను మరింత విస్తృతపర్చాలని లయన్స్ ఇంటర్నేషనల్ 5వ రీజియన్ చైర్మెన్ ఉదయ సూర్యభగవాన్ సూచించారు. నిజామాబాదు నగరంలోని కపిల హెూటల్ కాన్ఫరెన్స్ హాల్ లో లయన్స్ క్లబ్ ల పీఎస్టీల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆర్సీ ఉదయ సూర్యభగవాన్ మాట్లాడుతూ ఆయా క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారితో పాటు ఇతర కార్యవర్గం అంకితభావంతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రొటీన్ కార్యక్రమాలకు భిన్నంగా ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. లయనిజంలో కొత్త సభ్యులను చేర్చడంతో పాటు నూతన క్లబ్ ల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం, జిల్లా కార్యదర్శులు డి. యాదగిరి, పి. లక్ష్మీనారాయణ, కరిపె రవీందర్, ఎం. శంకర్, ద్వారకాదాస్ అగర్వాల్, రీజియన్ కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు, జోన్ చైర్మెన్లు నరసింహరావు, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

## పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ ఫలితాలలో మైనార్టీ సంక్షేమ శాఖ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని రకాలుగా కృషి చేస్తుందని తెలిపారు. మంచిర్యాల బాలికల జూనియర్ కళాశాల నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎ లిఖిత, షేక్ సీద్రాకొహిన్, ద్వితీయ సంవత్సరంలో బి సాత్విక, ఎండి అజార్బో, బెల్లంపల్లి బాలికల జూనియర్ కళాశాల నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మహెక్ నజ్నిన, ద్వితీయ సంవత్సరంలో జునైర సాబా, నిదాఫిర్డోస్, చెన్నూరు బాలుర జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరంలో ఎస్ అభిరామ్, ఓ సిద్ధు, ద్వితీయ సంవత్సరంలో బి వరుణ్ తేజ, ఎండి అమన్ లు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఎస్ఎస్సిలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలోని బెల్లంపల్లి బాలికల పాఠశాల నుండి డి. అక్షయ, సుహైర్య, మంచిర్యాల బాలికల పాఠశాల నుండి ఆర్ వైష్ణవి,డి రిషిత, ఎస్ వైశాలి,చెన్నూరు బాలుర పాఠశాల నుండి ఎండి సమీర్,ఎండి ఫిరోజ్,ఎస్ రాంసూరిలు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. విద్యా రంగంలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, అర్జీదారుల నుండి దరఖాస్తు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణిలో ప్రజల సమస్యలు తీర్చడం కొరకు మండలంలోని అధికారులు హాజరై, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.

# ఎడపల్లి మండలంలో కురిసిన వర్షం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. గత రెండు రోజులుగా వాతావరణంలో కొంత మేరకు మార్పు వచ్చింది. సోమవారం మధ్యాహ్నం వరకు ఎండలు దంచి కొట్టగా ఒక్కసారిగా కురిసిన వర్షంతో ఎడపల్లి మండలంలో ఆయా గ్రామాల్లో ఉష్ణోగ్రతలు సైతం అదుపులోకి వచ్చాయి. ఉదయం నుండి ఉక్కపోతతో అల్లాడిపోయిన ప్రజలు వర్షం వల్ల వాతావరణం చల్లాబడడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టణంలో శరవేగంగా అభివృద్ధి పనులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతు న్నాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని 21వ వార్డులో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎమ్మెల్యే స్వయంగా పట్టణంలోని 24 వార్డులలో ఉన్న సమస్యలు తెలుసుకుంటూ,అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తుంద న్నారు. ప్రతివార్డులో మంచినీరు సౌకర్యం, డ్రైనేజీ, రోడ్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. 21వ వార్డులో ఎస్డిఎఫ్ నిధులు 6 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఎండి జమీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్,ఎండి సుకూర్, రాచర్ల రవి,తుంగపిండి విజయ్,బండి శంకర్ గౌడ్,బుర్ర ఆంజనేయులు గౌడ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు సోత్కు ఉదయ్,రావుల శ్రీనివాస్,ఆలం శంకర్,కొత్తపల్లి రాయమల్లులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరించండి

## టిజిఈజేఏసి ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందించి, ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలకు చేయూతనందించాలని టిజిఈజేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి కోరారు. టిజిఈజేఏసి ఆధ్వర్యంలో ఈ మేరకు జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను మర్యాదపూర్వకంగా కలిసి, 57 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి దృష్టికి ఉద్యోగుల సమస్యలు తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టీజీఈజెఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలపై మే 15 లోపు ప్రభుత్వం స్పందించకపోతే, మే 15న నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ ఉద్యోగులు నిరసన, ధర్నాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సమస్యల పరిష్కారానికి జూన్ 9న హైదరాబాద్ లొ నిర్వహించూ మహా సదస్సుకు జిల్లా నుండి ప్రతి ఉద్యోగి హాజరై, విజయవంతం పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారానికి వర్క్ టూ రూల్, పెన్ డౌన్, సామూహిక సెల్లులతో ప్రభుత్వం పై ఒత్తిడి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి కే వనజా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి భూముల రామ్మోహన్, కో చైర్మన్ శ్రీపతి బాపురావు, నాయకులు చక్రపాణి, రవి, చెన్నకేశవులు, సుధాకర్, గోపాల్, వెంకటేశం, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/6/2025 6:00 AM Page 5

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007 తెలుగు దిన పత్రిక www.timesofvartha.com
జనరల్ న్యూస్ GENERAL NEWS
మంగళవారం 06-05-2025


# శ్రమశక్తి అవార్డు గ్రహీత నరేందర్‌కు ఘన సన్మానం

## ముఖ్యఅతిథులుగా హాజరైన జనక్ ప్రసాద్, బీనాదేవి దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్ర భారతిలో లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత పురస్కారమైన శ్రమశక్తి అవార్డును అందుకున్న ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు, సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టియుసి)కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ కు ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఐఎన్టీయూసీ శ్రేణులు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యూనియన్ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్, బీనా దేవి లు హాజరై, నరేందర్ ను శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, అతి చిన్న వయస్సులోనే నరేందర్ కు శ్రమశక్తి అవార్డు లభించిందని, అకుంఠిత దీక్షతో, క్రమశిక్షణతో పని చేసే నాయకులకు యూనియన్ లో తప్పక గుర్తింపు ఉంటుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని తెలిపారు. యూనియన్ లో సైతం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు లభించేలా కృషి చేస్తామన్నారు. రానున్న నాలుగు సంవత్సరాలలో ఏరియాలో కొత్త గనులు తీసుకురావడానికి, కొత్త ఉద్యోగాలు సృష్టించడానికి యూనియన్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణి యాజమాన్యం సొంతంగా ఐటీ కంపెనీ స్థాపించి, సింగరేణిలో పనిచేస్తున్న వందల మంది బీటెక్, ఇతర ఉన్నత చదువుకున్న వారికి ఆ ఐటి కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించి, సింగరేణిని ఐటి హబ్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా సిమెంట్ కంపెనీని సైతం స్థాపించి, సొంతంగా సిమెంట్ ఉత్పత్తిని సింగరేణి యాజమాన్యమే చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమిష్టిగా పని చేస్తే విజయం మనదే అని, తిరుగులేని శక్తిగా ఐఎన్టీయూసీ ఎదుగుతుందన్నారు. భారీ గాలి వానలో సైతం ముక్కోవని పట్టుదలతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో యూనియన్ శ్రేణులు పనిచేసి, సింగరేణిలో ఐఎన్టీయూసీ జెండాను ఎగిరేల కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అవార్డు గ్రహీత రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ, ఏరియాలోని ప్రతి ఒక్క ఐఎన్టీయూసీ కార్యకర్తకు లభించినట్లేనని, తనను గుర్తించి, తనకు ఇంతటి గొప్ప ప్రతిష్టాత్మకమైన అవార్డును రావడానికి కృషి చేసిన యూనియన్ నేత జనక్ ప్రసాద్ కు సర్వదా రుణపడి ఉంటానన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, యూనియన్ బలోపేతానికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకై తనవంతు పాత్ర కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, జాయింట్ ప్రధాన కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, కేంద్ర కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సంగ బుచ్చయ్య, బన్న లక్ష్మణ్ దాస్, మహిళా విభాగం కేంద్ర ఉపాధ్యక్షురాలు కల్పన, ఏరియా ఉపాధ్యక్షురాలు భాను, స్వాతి, ఏరియా కార్యదర్శులు దొరిశెట్టి చంద్రశేఖర్, బత్తుల వేణు, మంద భాస్కర్, అన్ని గనుల పిట్ కార్యదర్శులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

## పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) తో ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన టాస్క్ శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మాట్లాడుతూ, 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ మొదటి విడతలో ఎంపికైన 40 మంది నిరుద్యోగ యువతకు శిక్షణలో భాగంగా సిసి ప్లస్ ప్లస్, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎఅండ్ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బిటెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ ప్రతినిధి సాయికృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు





- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు, అభిమానులు.
- ఏరియా ఆస్పత్రిలో గునిగంటి కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదినోత్సవాలు
- గుడుల్లో రామచందర్ నాయక్ పేరిట ప్రత్యేక పూజలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు...!
- 20 కిలోల భారీ కేక్ కట్ చేసిన రాంరెడ్డి, కమలాకర్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ జన్మదిన సందర్భంగా వాడవాడల్లో కేక్ కటింగ్‌లు.స్వీట్లు పంపిణీ చేశారు. చిన్న గూడూరు మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జన్మదిన వేడుకలను పండుగలా జరుపుకున్నారు ఇందులో భాగంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణిగంటి కమలాకర్ మహబూబాబాద్ జనరల్ ఆసు పత్రిలో



రోగులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియతమ నాయకుడు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు రావుల రాం రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి బండి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్,సీనియర్ నాయ కులు ప్రమోద్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు గ్రామ పట్టి అధ్యక్షుడు రమేష్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ని నాగేషు యువజన జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్,నియోజకవర్గ అధ్యక్షులు సందీప్,చిన్నగూడూరు మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న బిక్కు నాయక్ పట్ల కిరణ్ సెల్ అధ్యక్షులు వెంకన్న వీరన్న, మండల యూత్ అధ్యక్షులు దాసరి రాజు,నాయకులు బిక్కు,మండల ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పై దుష్ప్రచారం

## బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అతిపెద్ద ప్రాజెక్టైనా కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు తెలిపేందుకు మాజీ మంత్రి, ధర్మపురి మాజీ ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రౌండ్ సమావేశంలో సమావేశానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజల్లో కేసీఆర్ నాయకత్వాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయాని విమర్శించారు. కేసిఆర్ కు తెలంగాణ మీద అవగాహన ఉండి, ప్రజలకు ఏమి కావాలో తెలిసిన వ్యక్తిగా, కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించిన జననేత, మహానాయకుడు కేసిఆర్ అని కొనియాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ దెబ్బతీయాలని ఆలోచిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టుపై అక్కసుతో 93 వేల కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందని అనడం నిజంగా తెలివికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, సిడబ్ల్యూసి, ఎన్డిఎస్ఏ లు ప్రాజెక్టు కట్టినప్పటి నుండి ఇప్పటివరకు నిద్రపోతున్నాయా అని ప్రశ్నించారు. నేడు కాంగ్రెస్, బిజెపి నాయకుల కుట్రల వల్ల రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు మళ్లీ ప్రారంభం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. భీమారం మండల కేంద్రానికి చెందిన సందనవేని అజయ్ మండలంలోని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తుందని, ఈ విషయమై తగు చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన కునరపు చంద్రమొగిలి తనకు గ్రామ శివారులో ఉన్న భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని సమీకృత కూరగాయల మార్కెట్ లోని షట్టర్ల లబ్దిదారులు తాము వ్యాపారం చేసుకునే స్థలాన్ని అప్పగించినప్పుడు తమకు షట్టర్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు వ్యాపారము చేసుకునే వరుసలో రూములు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన ఎగ్గె ప్రవీణ్ గ్రామ శివారులో తమకు చెందిన భూమిని బంధువులు తమకు తెలియకుండా విక్రయించారని, ఈ లావాదేవీని రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన చిందం లలిత తాను మీ-సేవ ఏర్పాటుకు అర్హత కలిగి ఉన్నానని, అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిపిఐ(ఎం) న్యూడెమొక్రసీ ప్రతినిధులు తమ దరఖాస్తులో లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల చెరువుకు సంబంధించి ఎఫ్ టిఎల్, బఫర్ జోన్లను నిర్ణయించి చెరువు కబ్జా కాకుండా కాపాడాలని కోరారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన రామగిరి అరుణ తాను గత సంవత్సరాలుగా కిరాయి ఇంట్లో నివసిస్తున్నానని, తన భర్త మరణించారని, నిరుపేద అయిన తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# జిల్లాలో వేగంగా ధాన్యం కొనుగోలు

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో రైతులకు ఇబ్బందులు లేకుండా వేగంగా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేటికీ 341 దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, 212 కేంద్రాలతో 46105.360 ధాన్యాన్ని 5252 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 21.48 కోట్ల రూపాయల చెల్లింపులు చేయడం జరిగిందని వివరించారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం ఖాంటా వేసి, 155 లారీలతో 1600 - 3000 టన్నుల ధాన్యాన్ని కరీంనగర్ లోని 48 మిల్లులకు, మంచిర్యాల లోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండించిన దాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిరోజు 3 నుంచి 4 కోట్ల రూపాయలు రైతులకు చెందిన బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని గమనించాలన్నారు. రైతులు ఆటోమేటిక్ యంత్రంతో శుభ్రం చేసి, కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ధాన్యాన్ని తీసుకు రావాలని సూచించారు. అకాల వర్షం కురిస్తే కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న టార్పోలిన్ వాడుకోవాలని, ధాన్యం కొలతలు పరీక్షించి, గ్రేడ్ ఏ ధాన్యం, కామన్ ధాన్యం అని నిర్ణయించుకోవాలని,మంచి ఫలితాలు పొందడానికి అవకాశం ఉందన్నారు.

# ఏటిసితో భావితరాలకు ఆధునాతన సాంకేతిక కోర్సులు

## పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఎటిసి)ల తో భావి తరాలకు అధునాతన సాంకేతిక కోర్సులు అందించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల ఐటిఐ లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహశిల్దార్ సతీష్, మున్సిపల్ కమీషనర్ రాజలింగు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో మార్కెట్ డిమాండ్ ఉన్న కోర్సులలో యువతకు శిక్షణ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం ప్రారంభమైన ఎటిసిలో 172 మంది విద్యార్థులు విద్య అభిసిస్తున్నారని తెలిపారు. హెవీ వెహికల్, ఎలక్ట్రానిక్ వాహనాల తయారీ, ఇతర సాంకేతిక కోర్సులలో విద్యార్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఎస్ఎస్సి. వార్షిక పరీక్షలు ముగిసినందున ఈ విద్యా సంవత్సరంలో సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదల, ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం
06-05-2025
6

# అంబేద్కర్,జగ్జీవన్ రామ్‌ల విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం

### ముఖ్యఅతిథిగా దళిత జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ

### విగ్రహాల ఫౌండర్ రాష్ట్ర కళామండలి చైర్మన్ మల్లె పాక అనిల్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

మే 17న పసునూరు గ్రామంలో జరిగే అంబేద్కర్ జగ్జీవన్ రామ్‌ల విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని కోరుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎం వి ఎఫ్, ఎంఎస్ఎఫ్, విహెచ్ పి ఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తుంగతుర్తి ఉద్యోగుల సంఘం పెన్షనరీ భవన్లో సమావేశమై విగ్రహ ఆవిష్కరణ కార్యచరణను ప్రణాళిక బద్ధంగా, క్రమశిక్షణతో గ్రామ పెద్దల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం ఏ విధంగా చేయాలని చర్చించారు. ఇట్టి కార్యక్రమానికి దళిత జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎన్నో ఉద్యమాలకు కేరప్ ఎమ్మార్పీఎస్, ఉద్యమ చరిత్రలో ఎన్నో అవమానాలు భరిస్తూ ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ఉద్యమంలో 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించిపెట్టిన మన దేవుడు మందకృష్ణ మాదిగ, చేతుల మీదుగా విగ్ర ఆవిష్కరణ చేయడం మా అదృష్టమని పసునూరు గ్రామ ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామం నుండి ప్రతి మండలం నుండి మన జాతి ముద్దుబిడ్డకు ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మా రక్త బంధువులందరికీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. సభా అధ్యక్షులు పాల్వాం ఐ బాలయ్య తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి, ముఖ్య అతిథులు చిప్పలపల్లి సోమశేఖర్ ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు, విశిష్ట అతిథులు కందుకూరి సోమన్న ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్, మల్లెపాక వెంకన్న ఎం



ఈ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, డాక్టర్ పల్లెపాత అనిల్ మాదిగ కళామండలి రాష్ట్ర అధ్యక్షులు, చింత వినయ్ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, ఎర్ర వీరస్వామి ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు, గడ్డం కాశీం వి హెచ్ పి ఎస్ జాతీయ కార్యదర్శి, కందుకూరి శ్రీను ఎం ఎస్ పి ఉమ్మడి జిల్లా నాయకులు, ఎర్ర అనుదీప్ కళా నేతల జిల్లా అధ్యక్షులు, చిప్పలపల్లి మల్లేష్ కళా నేతల తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్, కొండగడుపుల శ్రీను జిల్లా కార్యదర్శి, మల్లెపాక రవీందర్ ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు, చింతకుంట్ల అంబేద్కర్ ఎం ఈ ఎఫ్ మండల అధ్యక్షులు, చెడుపాక గంగరాజు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, శోభన్ బాబు ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు, కుంకుడు పాల రవీందర్ అర్వపల్లి మండల ఇంచార్జ్, ఐత వెంకన్న కళామండలి నాయకులు, గంగాధరి లక్ష్మీకాంత్ నూతనకల్ మండల అధ్యక్షులు, ఎం రవికుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు , మల్లెపాక కిషోర్ కుమార్ కళామండలి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో నిర్వహించే ఫిజియోథెరపీ వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

### మండల విద్యాశాఖ అధికారి సలాది రామా రావు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం జిల్లా మిళిత విద్య జిల్లాసమన్వయకర్త శ్రీ రాజశేఖర్ గారి ఆదేశాను సా రం,తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ మరియుచింతకాని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఈ వేసవి కాలంలో కూడ ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని దానికి కాను ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని దీనిని సీనియర్ ఫిజియోథెరపీ వైద్యనిపురాలు డాక్టర్ జీ వసంత చే ఈ ఉచిత వైద్యశిబిరం నిర్వహించబడుతుందనిదానికి గాను వివిధ రకముల శారీరక వై కల్యములు, పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు లచ్చగూడెం హై స్కూల్ ఆవరణలో ఉన్న దివ్యాంగ బాల బాలికల భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం ప్రతి బుధవారం నిర్వహించడం జరుగుతుందని, దీనికి గాను చింతకాని మండల పరిధిలోని వివిధ గ్రామములలో ఉన్న వివిధ రకములైన శారీరక వైకల్యములు, పాక్షిక పక్షవాతం, కండరాల మధ్య సమన్వయ లోపం వలన, నోటి నుండి చొంగ కారడం,మెడ నిల పెట్టడంలో ఇబ్బంది పడడం ,బోర్లా పడడంలోను, ప్రా కడం లోను, అడుగులు వేయడంలో ఇబ్బంది పడటం,నడవడంలోనూ నిలబడడంలోనూ, కూర్చోవడం లోను, రకములైన సమస్యలతో బాధపడుతున్నబాలబాలికలు వారి తల్లిదండ్రులతో హాజర హాజరయి దాన్ని సద్వినియోగం చేసుకోవాలని , చింతకాని మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లచ్చగూడెం ,భవితా కేంద్రం నిర్వాహకులు కే.ఎస్. కృష్ణారావు ఐఆర్పి, భూక్యాదస్లి ఐఆర్పి , సీసీఓ సైదులు, సిఆర్పి లు పద్మజ నిర్మల పాల్గొన్నారు.


## పైసా ఇవ్వలేను

(మొదటి పేజీ తరువాయి)..

బొగ్గు కొనుగోలు చేసి సింగరేణికి బకాయిలు పెట్టిందని వివరించారు. ప్రాజెక్టులకు సంబంధించే కాంట్రాక్టర్లకు రూ.50 వేల కోట్లు బకాయిలు పెట్టారని వివరించారు. ప్రభుత్వమై ఉండి 11 వడ్డీకి అప్పులు తెచ్చారని, ఇంత దుర్మార్గం దేశంలో ఎక్కడా ఉండదని వ్యాఖ్యానించారు. ఔటర్ రింగురోడ్డు, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్‌లో ఉన్న భూములన్నీ అమ్మేశారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వం వచ్చాక ఒక గుంట భూమి అమ్మలేదని స్పష్టం చేశారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములుగా, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సమరం అని ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎవర్ని నిందించదలుచుకున్నారు? అన్నారు. ఉద్యోగులకు 35 ఏళ్లు జీతభత్యాలు, పదవీ విరమణ తర్వాత పెన్షన్లుఇచ్చేది 98 ప్రజలేనని, వారి విషయంలో ఉద్యోగులకు బాధ్యత లేదా? అని సీఎం ప్రశ్నించారు.

ప్రజల్ని ఇబ్బందులకు గురిచేద్దామా? బీ రాష్ట్ర ఆదాయం ప్రతి నెలా రూ,18,500 కోట్లు మాత్రమే వస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర కనీస అవసరాలు తీర్చేందుకు రూ.22,500 కోట్లు అవసరమని వివరించారు. వస్తున్న ఆదాయంలో 7 వేల కోట్లు అప్పులకు, 5,500 కోట్లు జీతాలకు పోతోందని చెప్పారు. మిగిలే 6 వేల కోట్లలో వృద్ధాప్య పెన్షన్, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, షాదీ ముబాకర్, కల్యాణ లక్ష్మి, విద్యార్థుల ఫీజుల చెల్లింపులు ఈ పథకాలన్నీ అమలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. దుబారా తగ్గించి సర్దుబాటు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రిగా ప్రత్యేక విమానంలో వెళ్లే అవకాశం ఉన్నా సామాన్యుడిలా అందరితో కలిసి ప్రయాణం చేస్తున్నానని గుర్తు చేశారు. గతంలో విడతల వారీగా ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చేవని, ఇప్పుడు ఒకటో తేదీనే వస్తున్నాయని ప్రస్తావించారు. సమరం చేసేందుకు ఇక్కడ లేమని, ప్రజలపై యుద్ధం చేసిన వారు ఎవరూ బాగుపడలేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తుంటాయని, వాటి ఉచ్చులో పడి, వాటి చేతిలో చురకత్తిగా మారి ప్రజల్ని గాయపర్చవద్దని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తనను నిలువునా కోసినా... రూ.18,500 కోట్లకు మించి ఆదాయం లేదని చెప్పారు. నన్ను కోసుకుని తింటారా? అని ఉద్యోగ సంఘాల నాయకుల్ని ప్రశ్నించారు. ఉచిత కరెంట్, వృద్ధాప్య పెన్షన్, ఏది ఆపాలో చెప్పాలని నిలదీశారు. ఉద్యోగులు డిసైడ్ చేస్తే బహిరంగ సమావేశం ఏర్పాటు చేసి. ప్రజలకు వివరించి ఆ పథకాలు నిలిపేద్దామని వ్యాఖ్యానించారు.

## జెమిని తాండ లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని జెమిని తాండ లో సోమవారం రోజు పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్య సిబ్బంది తెలిపారు . ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ...పశువులు రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని పశువు పాలకుల కు సూచించారు. ఈ కార్యక్రమం లో మట్ట రెడ్డి, గంగాధర్,గోపాల మిత్ర రాములు, రమేష్ ప్రసాద్ పాల్గొన్నారు

## చిన్నపిల్లలకు కంటి వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని ఎక్కకుంట తండాలో సోమవారం రోజు చిన్నపిల్లలకు కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్ తెలిపారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలోని చిన్న పిల్లలకు కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దృష్టి సమస్యలున్న పిల్లలను గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జయసుధ, ఎల్లేశం పాల్గొన్నారు

## రుద్రూర్ పిహెచ్సిని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం అండ్ సమత



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డిఎంహెచ్వో సమత సిబ్బందికి సూచించారు. బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డాక్టర్ సమత ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అయేషా, సిద్ధికి, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు, ఉన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన ఆర్టీసీ పలువురు సంఘాల నేతలు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసి చైర్మన్ టిఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామ రెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్ ,కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్, ఎస్ టి ఏం యు జనరల్ సెక్రెటరీ పున్న హరి కృష్ణ తోపాటు పలువురు ఆర్టీసీ సంఘాల నేతలు.. ఈసందర్భంగా వారు మాట్లాడుతూఆర్టీసీ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చిన ఆర్టీసీ సంఘాల నేతలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సమస్యల పై ఆర్టీసీ సంక్షేమం కోరే ఎవరైనా ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చు మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటా అని తెలిపారు.ఆర్టీసీ వినడానికి నేను కానీ మా ముఖ్యమంత్రి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం ,ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. సమస్యలు తొలుగు తున్నాయి. సమ్మె చేయవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్న. ఆర్టీసీకి 16 నెలలుగా ఎన్నోమంచి కార్యక్రమాలు చేశాం.. ఒక్కటైన ఇబ్బంది పెట్టమా..ఆర్టీసీ సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారు. గత 10 సంవత్సరాలుగా ఆర్టీసీని నిర్వీర్యం చేశారు.. ఒక్క బస్సు కొనుగోలు చేయలేదు ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదు, సిసిఎస్, పీఎఫ్, పైసలు వాడుకున్నారు. టీ



జిఎస్ఆర్‌టిసి ఉద్యోగులకు 2013 నుండి చెల్లించాల్సిన బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించింది 2017 పే స్కేల్ 21% శాతం ఇచ్చింది సంవత్సరానికి 412 కోట్లు భారం పడుతుంది. పిఎఫ్ ఆర్గనై జేషన్ సుదీర్ఘ కాలంగ పెండింగ్ లో ఉన్న 1039 కోట్లు చెల్లించాం. నెలవారీ పిఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుండి క్రమం తప్పకుండా చెల్లించబడుతుంది.చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సిసిఎస్ బకాయిలు ఉద్యోగులకు 345 కోట్లు రూపాయలుచెల్లించాం. నెలవారీ సిసిఎస్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుండి క్రమం తప్పకసండా చెల్లించబడుతుంది. 1500 మంది కారుణ్యనియామకాలు చేపట్టినం. ప్రభుత్వం టీ జి ఎస్ ఆర్ టి సి లో 3038 మంది ఉద్యోగులను రిక్రూట్‌మెంట్ చేయడానికి అనుమతి ఇచ్చింది.కొత్త బస్సులు కొనుగోలు చేశాం ,తార్నాక ఆసుపత్రి ను సూపర్ స్పెషాలిటీ గా మార్చాం అని ఆయన ఆర్టీసీ యూనియన్ నాయకుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు, తదితరులు ,పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ సభను విజయవంతం చేయండి

### ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి జబ్బర్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

భారత మార్క్ లిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఐక్య వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మధ్యకాల ఓంకార్ గారి 100వ శతజయంతి వార్షికోత్సవ పోస్టర్లను స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగిందని జయంతిని వరంగల్ జిల్లా మచ్చపూర్ గ్రామంలో ఆయన స్తూపం వద్ద నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు పీడిత ప్రజల ప్రియతమ నేత కామ్రేడ్ అసెంబ్లీ టైగర్ మృత్యుంజయుడు ఎం సిపిఐ వ్యవస్థాపనత ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో వామపక్షాల తరఫున గొంతుకై వినిపించినటువంటి అమరవీరుడు ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ విజయవంతం కోసం జిల్లా నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సదానందం,నీల ఖైరతాలి,గంగాధర్,రమేష్, సుస్మిత,తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఉచితంగా భగవద్గీత పుస్తకాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ మండలం తాడ్కోలు గ్రామంలో సోమవారం 11 రోజులు భగవద్గీత భర్త నాట్యం సంబంధించిన కార్యక్రమం చేపట్టారు. అనేక మంది పిల్లలు భాగస్వామ్రయ్యారు. చివరి రోజున పోతుల బోగడ పెద్ద రాంరెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు ఉచితంగా భగవ ద్గీత పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజ గాయత్రి, సవిత, సామాజిక సమరసత జిల్లా కోఆర్డినేటర్ బొప్పిడి భూమిరెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## పీహెచ్‌డి అడ్మిషన్ల ప్రక్రియను సులభతరం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో దళిత గిరిజన బలహీన వర్గాల విద్యార్థులు పీహెచ్ డి లు చేసేలా పి హెచ్ డి అడ్మిషన్ల ప్రక్రియ ను సులభతరం చేయాలని జె ఎన్ టి యూ హెచ్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ బాలు నాయక్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు పూల అరవింద్ కుమార్ మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు ఎంటెక్ పూర్తి చేసి పీహెచ్ డి లు చేయటానికి ఆసక్తి కనబరుస్తున్నారని, అందుకు అనుగుణంగా సాధ్యమైనంత త్వరగా విశ్వ విద్యాలయ ఉన్నత అధికారులు పీహెచ్ డి నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఆయా పీహెచ్ డి నోటిఫికేషన్ లో నియమ నిబంధనలను దళిత గిరిజన బలహీన వర్గాల విద్యార్థులకు ఎక్కువ మందికి పీహెచ్ డి అడ్మిషన్ లు పొందేలా రూపొందించాలని మరియు ఇప్పటికే మెకానికల్, సివిల్,ఈఈఈ లలో పీహెచ్ డి సీట్లు భర్తీ కావటం లేదు కనుక కేటగిరీల వారీగా అందరికీ ఎస్సీ,ఎస్టీ,బీసీ ఈ డబ్ల్యూఎస్ అందరికీ పీహెచ్ డి ప్రవేశ పరీక్షలో పొందాల్సిన మార్కుల కటాఫ్ ను తగ్గించాలని డిమాండ్ చేయటం జరిగింది. అవసరం అయితే సరిపడా అభ్యర్థులు క్వాలిఫై కానీ యెడల అవసరం అయితే 1:2 కానీ 1:3 నిష్పత్తి ప్రకారం ఇంటర్వ్యూ కి పిలిచి ఇంటర్వ్యూ తదనతరం మెరిట్ లిస్టు నీ రూపొందించి పీహెచ్ డి అడ్మిషన్ల ప్రక్రియ ను సులభతరం చేసి దళిత గిరిజన బలహీన వర్గాల వారు సైతం పీహెచ్ డి లు చేసేలా మార్గం సుగమం చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ బాలు నాయక్ స్పందించి ఎక్కువ మంది విద్యార్థులకు పీహెచ్ డి చేసే అవకాశం కల్పించే విధంగానే ఆలోచిస్తున్నామనీ సాధ్యమైనంత త్వరలో ఉపకులపతి తో చర్చించి నియమ నిబంధనలను రూపొందిస్తామని, ఉపకులపతి సైతం పరిశోధన మరియు పరిశోధనల కు కావాల్సిన వసతులను మెరుగుపరచాలని ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ కార్య క్రమంలో విద్యార్థి నాయకులు శివ కృష్ణ, సిద్ధార్థ, ప్రఫుల్, జవ్వాజి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం
06-05-2025
7

# తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025 విజయవంతంగా పూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



రెండవ తెలంగాణ రాష్ట్ర పారా తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025, మే 4, 5 తేదీలలో జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్‌కి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి 35కి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ, పట్టుదల మరియు క్రీడాస్ఫూర్తిని క్రీడాకారులు మెరుగ్గా ప్రదర్శించారు. ఈ ఛాంపియన్‌షిప్, మే 16 మరియు 17 తేదీలలో లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, పంజాబ్‌లో జరగబోయే 4వ జాతీయ పారా నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కి ఎంపికల బేస్‌గా నిర్వహించబడింది. ఈ రాష్ట్ర స్థాయి పోటీలో ఉత్తమ ప్రదర్శన చేసిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో తెలంగాణను ప్రాతినిధ్యం వహించనున్నారు. అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ తన సందేశంలో పారా క్రీడల ప్రాముఖ్యతను, వాటి వేగంగా పెరుగుతున్న ప్రజాదరణను వెల్లడించారు. పతాక విజేతలుగా పాల్గొన్న ప్రతి క్రీడాకారుడిని ఆయన అభినందించారు. క్రీడాకారుల అభివృద్ధి, భవిష్యత్తు అవకాశాల కోసం అసోసియేషన్ తరఫున ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. జనరల్ సెక్రటరీగణేష్ యాదవ్ కూడా జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రతి పాల్గొన్న క్రీడాకారుడి కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాబు, తెలంగాణ పారా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్ పాల్గొని, క్రీడాకారులందరిని వ్యక్తిగతంగా అభినందించారు. ఎన్ ఎస్. దిలీప్ మాట్లాడుతూ, "అసోసియేషన్ అభివృద్ధికి కావాల్సిన సహకారం, అవసరాలు అన్ని విషయాల్లో నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది," అని తెలిపారు. ఈ ఈవెంట్ తెలంగాణ పారా క్రీడల చరిత్రలో మరో గర్వకారణంగా నిలిచింది. రాబోయే జాతీయ పోటీల్లో తెలంగాణ తరఫున గొప్ప ప్రదర్శన చేయనున్న ఆశలు మరింత పెరిగాయి...

# రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రైతులు తమ పొలాల్లో యూరియా వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపాలని శాస్త్రవేత్త కృష్ణ చైతన్య సూచించారు. బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు సాగుపై అవగాహన కల్పించారు. తప్పనిసరి పరిస్థితుల్లో అవసరమైనప్పుడు మాత్రమే రసాయన మందులను మారుస్తూ పంటలకు పిచికారి చేయాలని సూచించారు. పంటలకు అకాల వర్షాలు, ఇతరత్రా ముప్పు వాటిల్లినప్పుడు ఉపయోగ పంటలకు సంబంధించి పురుగుల మందులు, ఏ రువుల రసీదులను భద్రపరచు కోవాలని పేర్కొన్నారు. కొత్త కొత్త పంటల ద్వారా రైతులకు అదనపు ఆదాయం వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్, ఏవో నిషిత, ఏఈఓ సుప్రియ, రైతులు, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రంలోఉసికెల బాబు -రాములమ్మ దంపతుల కుమారుడు నాగరాజు- పావని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆశీర్వదించిన వారిలో చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె పాషా,సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే కాసిం, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉసికెల సైదులు,ఇట్ట శీను,మడిపల్లి రాంప్రసాద్, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ, విశ్వబ్రాహ్మణ రంగంలో విశేష కృషి ఫలితం..

## బ్రహ్మశ్రీ కాసా రెడ్డప్ప చారికి జాతీయ పురస్కారం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి అధ్యక్షులు బ్రహ్మశ్రీ కాసా రెడ్డప్ప చారి సామాజిక సేవలో, విశ్వబ్రాహ్మణ రంగంలో విశేష కృషి చేసినందుకు మాచవరం సేవా ఫౌండేషన్ వారి (స్వర్ణ కంకణ) జాతీయ పురస్కారం 2025తో సత్కరించి శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి సభ్యులు బ్రహ్మశ్రీ కాసా రెడ్డప్ప చారికి జాతీయ పురస్కారం అందజేసి సన్మానానించారు. సృష్టికి మూలమైన విశ్వకర్మలు సకల ప్రాణికోటిని సృష్టించు జగత్పతి విశ్వకర్మ యొక్క ఆవిర్భావం ఈ సృష్టికి పూర్వమే స్వయంభూవుగా వెలసిన రూపమే విశ్వకర్మ అని, అసలు విశ్వకర్మలు అంటే ఎవరు. వీరి పూర్వాపరాలు ఏమిటి ? అని పరిశీలిస్తే ! పరమాత్మ విశ్వకర్మ ఐదు ముఖాలతో, పది చేతులతో స్వయంభూగా అవతరించిన రూపం అన్నారు. ఈ సందర్భంగా ఎస్. చిరంజీవి చారి, కె. సుధాకర్ చారి, ఎస్. గోవింద చారి, డి. హేమసుందర్ చారి, సీహెచ్. రవికాంత్ చారి, ఎ. ఆనంద్ చారి, డి. వేణుగోపాల్ చారి, జె. భరత్ కుమార్ చారి, వి. మల్లయ్య చారి సేవా సమితి సభ్యులందకు ధన్యవాదాలు తెలిపారు...

# నేను వికలాంగురాలిని జర కనికరించండి సారు

- రెండు సంవత్సరాలుగా ప్రాధేయపడ్డ బ్యాటరీ సైకిల్ రాని వైనం
- మనిషి పట్టుకుంటేనే కానీ నడవడవలేని పరిస్థితి
- అధికారులకు నాయకులకు విజ్ఞప్తి గుండాల మనిషా


టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



నేను వికలాంగురాలునీ ఎలా నడవాలి... అని ఆవేదన..నాకు మూడు గిల్లల బ్యాటరీ బండి ఇవ్వగలరు... రెండు సంవత్సరాల నుండి ప్రాధేయపడుతున్న కనికరించడం లేదు .. ఇబ్బంది అవుతుంది సారు..నన్ను కాపాడండి అని ప్రాధేయపడుతున్న మనీషా తుంగతుర్తి పట్టణానికి చెందిన గుండాల మానీశా తండ్రి శ్రీశైలం తల్లి సోమలింగమ్మ వీళ్ళిద్దరూ రైతు కుటుంబంలో పుట్టి వారిద్దరు కష్టపడి నన్ను చదివిస్తున్నారు. నేను వికలాంగురాలని కావున నాయందు దయ ఉంచి నాకు మూడు గిల్లాల బ్యాటరీ బండి ఇవ్వగలరని కోరుతున్నాను. నేను గత ఐదు సంవత్సరాల నుండి చదువుకుంటూ తుంగతుర్తి పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్నాను ఇప్పుడు నేను ఈ నియోజకవర్గంలోని పసునూరు మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ చదువుతున్నాను నాకు ఇంటి దగ్గర నుండి బస్ స్టాండ్ వరకు రావడానికి చాలా ఇబ్బందులు అవుతున్నాయి నాకు మా తల్లి వస్తేనే నేను ఆటోలు ఎక్కి బస్సు ఎక్కి కాలేజీకి వెళుతున్నాను. కావున నాయందు దయ ఉంచి ప్రభుత్వం ఈ పేద కుటుంబంలో పుట్టిన వికలాంగులు రాలైన ఆడబిడ్డకు న్యాయం చేయవలసిందిగా అని విజ్ఞప్తి చేశారు.

# అక్రమ వ్యాపారులకు కేంద్రంగా కేపిహెచ్‌బి సర్వీస్ రోడ్లు

## చర్యలు తీసుకోవాలంటూ జిహెచ్ఎంసి కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్ బి రోడ్ నెంబర్ వన్ నుండి జేఎన్ టి యూ వరకు ఉన్న సర్వీస్ రోడ్లు ఆక్రమిస్తూ అక్రమ వ్యాపారులకు అడ్డాగా మారాయని తద్వారా పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూకట్పల్లి స్వచ్ఛభారత్ వ్యవస్థాపక అధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి మాధవరం కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ అపూర్ చౌహాన్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసి సమస్యను పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ సర్వీస్ రోడ్లపై అక్రమ వ్యాపారుల వల్ల పెద్ద సంఖ్యలో జనం గుమికూడడం తద్వారా ట్రాఫిక్ సమస్యలతో పాటు, ఆకతాయిల చేష్టల వల్ల మహిళలకు, సీనియర్ సిటిజన్లకు అసౌకర్యంగా ఉంటుందని, చోరీలు జరిగే అవకాశం కూడా ఉందని, ఇప్పటికే ఈ విషయంలో స్థానికుల నుండి తీవ్ర వ్యతిరేకత ఉందని ఇలాంటి అక్రమ వ్యాపార దుకాణాలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులకు కాంతారావు విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో పవన్, శ్రీకర్ రావు, వినోద్ కుమార్ గౌడ్, తోట రమేష్, రవి కుమార్, భగవంత్ రెడ్డి, రాములు, వెంకటరమణ, ప్రేమ్, సుధ, రేవతి, లహరి తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో బీజేపీ నిరసన

## పాదయాత్రలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




అక్రమ వలస దారులకు వ్యతి రేకంగా కూకట్ పల్లి బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన పాదయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు, మ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, భారత్‌లో గడువు ముగి సిన ప్పటికీ ఇంకా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ, బాంగ్లాదేశీ, రోహింగ్యా వలస దారులను వెంటనే దేశం విడిచిపోవాలని డిమాండ్ చేస్తూ, దేశ భద్రతతో కూడిన అంశాల్లో ఎలాంటి రాజీ లేదని, అక్రమ వలసదారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ. ఉగ్రవాదం,దేశం విడిచి వెళ్ళిపోయే వరకు అక్రమ వలసదారులకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందనీ వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. మేడ్చల్ జిల్లా (అర్బన్) బిజెపి అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జి మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు,అర్శనపల్లి సూర్యారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య,అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ,డివిజన్ స్థాయి బీజేపీ,బీజేవైయం కార్యకర్తలు, మోర్చాల విభాగాల ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, మద్దతు దారులు కూడ విశేషంగా స్పందించారు...

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల లో 2004-2005-బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అలనాటి జ్ఞపకాలు, మధుర స్మృతులతో, ఆనందంగా గడిపారు. అనంతరం వారికి విద్య నేర్పిన గురువులకు శాలువా తో సత్కరించారు..

# ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం ప్రారంభించిన మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు యస్. విజయ చంద్ర

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



సోమవారం చింతకని మండలంలో గల అన్ని రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు నమోదు కార్యక్రమం) మొదలుపెట్టడం జరిగింది. కావున రైతులందరూ ఉపయోగించుకోగలరు అని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు యస్ విజయ చంద్ర తెలిపి ఆ రైతు వేదికలో రైతు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫార్మర్ రిజిస్ట్రీ వలన ఉపయోగాలు.కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. 5-5-2025 సోమవారం నుంచి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు భూభారతి పోర్టల్ లో భూమి ఉన్న ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం మరియు ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి లను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ )కొరకు నమోదు చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, భారత ఆహార భద్రత మిషన్ ఇలాంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఏస్. మానస, వ్యవసాయ విస్తరణ అధికారులు రాము, కార్తీక్, కల్యాణి, తహీయ, తేజ, ఆయేషా మరియు రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఫీడే టోర్నమెంట్‌లో నాగులవంచ గ్రామ చిన్నారి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

హైదరాబాదులో బంజారా హిల్స్ ప్రాంతంలో ఉన్న మెరీడియన్ స్కూల్ లో ఇంటర్నేషనల్ ఫీడే టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఇందులో నాగులవంచ గ్రామం చింతకాని మండలం ఖమ్మం జిల్లా కి చెందిన అనగాని రియాన్సిక 3సంవత్సరాల3 నెలల పాప ఇందులో పాల్గొనడం జరిగినది. పాప ప్రతిభను చూసి అందరూ అభినందనలు తెలుపుతూ, లిటిల్ గ్రాండ్ మాస్టార్, తెలంగాణ చెస్ క్వీన్ అని కామెంట్ చేస్తున్నారు.

# జకరయ్యకు గౌడ్స్ యూత్ నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఇటీవల కాలంలో నాగులవంచ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురజాల జకరయ్య మరణం తెలుసుకొని గౌడ్స్ యూత్ ఆధ్వర్యంలో జకరయ్య గారి ఫోటోకి పూలు వేసి ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం
06-05-2025


## విలువలు కలిగిన విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం



- చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు
- జిల్లా అకాడమిక్ కో-ఆర్డినేటర్ సృజన్ తేజ

వర్ధన్నపేట,05మే,టైమ్స్ ఆఫ్ వార్త:

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగాలంటే విలువలతో కూడిన చదువులు చదివితేనే ముందుకు వెళ్తారని జిల్లా అకాడమిక్ కో-ఆర్డినేటర్ సృజన్ తేజ పేర్కొన్నారు. సోమవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్న పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఆట పాటలు, కథలు, వివిధ క్రీడల్లో నైపుణ్యం సాధించాలని, అప్పుడే సమాజంలో పేరు ప్రతిష్టలు దక్కుతాయన్నారు. విద్యార్థులకు 15 రోజుల పాటు వేసవి శిక్షణలు ఉంటాయన్నారు. శిక్షణలో భాగంగా ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో పాల్గొనేలా శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఈ వేసవి శిక్షణ తరగతులు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి ఆదేశాలమేరకు డిఈఓ మామిడి జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో 100 కు పైబడి విద్యార్థుల సంఖ్య గల 50 పాఠశాలలో ప్రారంభించబడుతున్నవని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయుని సహకారంతో 15 రోజులు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మండల విద్యాధికారి మామనూరి శ్రీధర్ మాట్లాడుతూ.. శిక్షణ కేంద్రంలో 100 మంది విద్యార్థుల వరకు శిక్షణ ఇవ్వనున్నామని తెలియజేశారు. మండలములోని కట్రియాల, ఇల్లంద పాఠశాలలో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ... డాన్స్, ఆటలు, చిత్రలేఖనం, కరాటే, క్రాఫ్ట్ , స్పోకెన్ ఇంగ్లీష్ వంటి అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 11గంటలకు విద్యార్థులకు స్నాక్సును అందించి ఇంటికి పంపిస్తామని తెలిపారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లక్ష్మీబాయి, ఉపాధ్యాయులు పర్వత రమణ రావు, ఎన్సిసి ఫీసర్ నిమ్మ మనుజేందర్ రెడ్డి, మైదం అశోక్, పల్లె మదన్ మోహన్, బరిగల దేవయ్య, లలిత్ కుమార్, రోహిణి దేవి, సునీత, జి. కుమారస్వామి, మంజు, సుప్రియ, మెంతం జయంజలి, అరవింద్, సుధారాణి, స్వర్ణ, కుమారి రేఖ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ జర్నలిస్టుగా జాడ క్రాంతి కుమార్‌కు జాతీయ గుర్తింపు

- వారం క్రితం మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025
- నేడు రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకల్లో ఉత్తమ జర్నలిస్టుగా పురస్కారం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మీడియా రంగంలో సామాన్య పాత్రికేయుడిగా, నవసమాజ నిర్మాణం కోసం, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ, తనదైన శైలిలో వార్తా కథనాలతో ప్రజలను చైతన్యవంతులను చేయడంతో పాటు సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, జర్నలిస్టుల, ప్రజా సంక్షేమం, రక్షణే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తూ, ముఖ్యంగా కరోనా కాలంలో స్వచ్ఛందంగా ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రజల పక్షాన పలు పోరాటాలు నిర్వహించిన సామాన్య జర్నలిస్టు, తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన,

**టైమ్స్ ఆఫ్ వార్త తెలుగు దినపత్రిక రిపోర్టర్ జాడ క్రాంతి కుమార్**

చేస్తున్న కృషిని గుర్తించి, ఆదివారం హైదరాబాద్ లోని త్యాగరాజ గాన సభలో అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, మాచవరం సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకల్లో జాతీయ అవార్డు 2025 అందించి, ఘనంగా సత్కరించారు. గతవారం రాజమండ్రిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025తో ఘనంగా సత్కరించారు. ఆదివారం హైదరాబాద్ లోని లోని త్యాగరాజ గాన సభలో నిర్వహించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రఖ్యాత కళాకారులు, సాహితీవేత్తల సమక్షంలో జర్నలిస్టుగా క్రాంతి కుమార్ చేసిన సేవలను గుర్తించి, ఆయనకు జాతీయ అవార్డు-2025 అందించి, గౌరవించారు. ఇదే వేదికపై పలువురు కవులు, కళాకారులు, పర్యావరణవేత్తలు, సామాజిక సేవకులు, వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, పాండిచ్చేరి తదితర రాష్ట్రాలకు చెందిన పలువురిని వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జాతీయ అవార్డు అందుకున్న టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, తనకు రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని పురస్కరించుకొని, జాతీయ అవార్డు ప్రధానం చేసిన నిర్వాహకులకు, మంచిర్యాల జిల్లా జర్నలిస్టుగా తనను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ, అండగా ఉన్న **టైమ్స్ ఆఫ్ వార్త తెలుగు దినపత్రిక** యాజమాన్యానికి, సిబ్బందికి,సహచర పాత్రికేయ మిత్రులకి, కుటుంబ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ, ప్రజా, కుల, కార్మిక, విద్యార్థి సంఘాలకు, వివిధ రాజకీయ పార్టీలకు, ఎల్లప్పుడూ తన అండగా ఉంటూ, ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా గడిచిన వారం పది రోజులోనే రెండు ప్రముఖ సంస్థల నుండి ఉత్తమ జర్నలిస్టుగా జాతీయ అవార్డులు అందుకున్న క్రాంతి కుమార్ ను సాటి పాత్రికేయులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## రైతు ముంగిట శాస్త్రవేత్తలు

- పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు యస్. విజయ చంద్ర




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని సోమవారం రాయన్నపేట (కలకోట క్లస్టర్) రైతు వేదికలో వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ పరిశోధన స్థానం, మధిర వారి ఆధ్వర్యంలో " లిరైతు ముంగిట శాస్త్రవేత్తలు " అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసా య సహాయ సంచాలకులు యస్. విజయం చంద్ర మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం తగ్గించుకోవడం వలన సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు, రసాయనాలు తగ్గించుకోవడం వలన నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవచ్చు, పంట మార్పిడి చేయండి తద్వారా పంటలకి వచ్చే చీడపీడల తగ్గించుకోవచ్చు, రైతులు పంట మొదలు పెట్టిన దగ్గర నుంచి పంట కోసే వరకు ఉన్న రసీదులను భద్రపరుచుకోవాలి, అంతర్ పంటలకు వాడడం వలన కలిగే ఉపయోగాలు( పత్తిలో కంది, మిర్చిలో బంతి), వరి పంట అయిన తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదునుకోవడం వలన ఉపయోగాలు గురించి రైతులకు వివరించారు. మధిర పరోసాధన స్థానం శాస్త్రవేత భరత్ మాట్లాడుతూ వానకాలం లో వారి తరువాత యాసంగిలో మినుములు పెసర బొబ్బర్లు వంటి పంటలు వేసినట్లయితే భూమిలో సేంద్రియ పదార్థం పెరిగి నేల ఆరోగ్యమ బాగావుతుందని అలాగే పంటలలో నీటి వినియగం బాగా ఉంటుందని తెలిపారు. కీటక శాస్త్ర వేత్త. నాగ స్వాతి మాట్లాడుతూ వరి, ప్రత్తి, మిర్చి మరియు మొక్క జొన్న పంటలలో చీడ పీడలా యాజమాన్యము గురించి వివరించారు. రైతు అవసరం అయినా మేరకే పురుగు మందులు వాడాలని విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. అనంతరం అన్ని రైతు వేదికలో లిఫార్మ్ రిజిస్ట్రీ (రైతు నమోదు కార్యక్రమం చేపట్టారు రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు అని చెప్పారు యస్ విజయ చంద్ర తెలిపి ఆ రైతు వేదికలో రైతు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ (మధిర) కర్నాటి రామకోటేశ్వరరావు , వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగ సాయి రైతులు పాల్గొన్నారు.

# అలరించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు

## జర్నలిస్టుల విభాగంలో జాతీయ పురస్కారం అందుకున్న జాడ క్రాంతి కుమార్

- తెలుగు సంస్కృతి సాహితి సేవ ట్రస్ట్, మాచవరం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ
- పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, మాచవరం సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో నిర్వహించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు ఆద్యంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. ఈ వేకడుకల్లో జిల్లాకు చెందిన జర్నలిస్ట్ జాడ క్రాంతి కుమార్(టైమ్స్ ఆఫ్ వార్త) దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆదివారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆధ్యాత్మిక గురువు దైవాజ్ఞ శర్మ, నవల రచయిత సురపల్లి విజయ, న్యూరాలజిస్ట్ డాక్టర్ ముదిగొండ గోపికృష్ణ, విప్రో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బంగారు శ్రీనివాస్, అఖిలభారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం లు హాజరుకాగా, యాంకర్ గా మోహన్ గాంధీ వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకర్షించాయి. ఈసందర్భంగా నిర్వాహకులు కళా ప్రదర్శన నిర్వహించిన కళాకారులను శాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, పాండిచ్చేరి తదితర రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించి, ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ వేడుకల్లో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన **జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ ఆఫ్ వార్త)** కు జాతీయ అవార్డు - 2025ను అందజేసి, ఘనంగా సన్మానించారు. క్రాంతి కుమార్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు అవగతం అయ్యేలా, నిజాలను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం ప్రజలకు, అదేవిధంగా ప్రభుత్వానికి అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ అవార్డుతో జిల్లా జర్నలిస్టులకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు పలువురు వ్యాఖ్యానించారు. ఈకార్యక్రమంలో అభినృత్య కూచిపూడి కళాశాలకు చెందిన శేర్లి మరియా ఫరాక్, త్రిపుర నృత్య భారతి క్లాసికల్ డాన్స్ అకాడమీ కైరిక నందిని, స్వరవాహిని శిక్షణాలయం చక్రావధామల ప్రసన్నలక్ష్మి, జై భీమ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఉమాదేవి, కన్వీనర్ ఇనుముల రాజేశ్వర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది మంజుల మదరం, సోషల్ లిస్ట్ మంజుల పూజారి, సోషల్ వర్కర్ కందన్ జోషి, సినిమా ఆర్టిస్ట్ దోర్నాల హరిబాబు, తెలంగాణ సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ సభ్యులు మాచవరం నరసింహ సాయి శ్రీనివాస్, అద్దంకి నాగేశ్వరరావు మాచవరం సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ మాచవరం గౌరీశంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు.

# గ్రామాల వద్దకే రెవెన్యూ యంత్రాంగం

- భూ భారతి అమలు పైలెట్ ప్రాజెక్టు కింద ఆత్మకూర్(ఏం) మండలం ఎంపిక
- భూ భారతి ద్వారా గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లాలో భూభారతి చట్టం అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఆత్మకూర్ (ఎం) మండలం ఎంపిక చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూర్ (ఏం) మండలంలోని రాయిపల్లి, సర్వేపల్లి, గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలకు ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి (ఆర్ఓఆర్ చట్టం) అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఆత్మకూర్ (ఎం )మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సులో ముందుగా ఆ గ్రామంలోని భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను తెలియజేయాలని, ఆ పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం అనంతరం చేయడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు, ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మీ గ్రామంలోనే మీ ఇంటి దగ్గరకే వచ్చి రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కరిస్తారన్నారు. భూ భారతి లో దరఖాస్తు పెట్టుకుంటే భూ భారతి రైతులు అర్జీతోపాటు పాస్ పుస్తకం సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని, అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోనే పరిశీలించి ,కోర్టు పరిధిలో ఉన్న ఆర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు. గ్రామానికి సంబంధించిన పూర్తి రెవెన్యూ దస్త్రాలను తీసుకొని గ్రామాల్లోకి అధికారుల బృందం వస్తుందన్నారు. సమస్య యొక్క దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. తీసుకున్న ప్రతి అర్జీని కంప్యూటర్లో నమోదు చేసి రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. తీసుకున్న అర్జీలను అదే రోజు గ్రామంలో పరిశీలించి అవసరం అయితే క్షేత్రస్థాయిలో విచారిస్తారన్నారు. వివాదాలు లేని అర్జీలను పరిశీలించి రెవెన్యూ దస్త్రాలను ప్రక్షాళన చేసి పరిష్కార పత్రాలను జూన్ 2వ తేదీన అందజేస్తారన్నారు. భూ భారతి సేవలు గ్రామంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ రెవెన్యూ సదస్సులలో ఆర్డీవో కృష్ణారెడ్డి, ఇన్చార్జి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మతిస్థిమితం లేని దళిత యువకుడిపై దాడి చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, ఇటీవల సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేని గ్రామంలో బేడ బుడగ జంగం కులానికి చెందిన మతిస్థిమితం లేని యువకుడు అజయ్ కుమార్ ఆంజనేయ స్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో కొందరు వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునేలా కాళ్లు చేతులు కట్టివేసి బట్టలూడదీసి నగ్నంగా ఊరేగింపు చేస్తూ దాడి చేయడం అమానుషమని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలోనూ దళితులపై దాడులు నిత్యం జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిందితులను కఠినంగా శిక్షించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమం లో జిల్లా అధ్యక్షులు భూమయ్య, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పోచిరం మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జ్ వెండి యాదవరావు , మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి, సర్వగల రవీందర్ మాదిగ ,శంకర్ మాదిగ, మైపాల్ మాదిగ, యాదవ్, మారుతి, బాలాజి, సురేష్ , రవికుమార్, తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999